# స్వరాష్ట్రంలోనే నగరాభివృద్ధి

### సమైక్య రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఇందూరు





గాయత్రీనగర్‌లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా

- ఎన్నికల ప్రచారంలో అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా
- గాయత్రీనగర్‌లో విస్తృత ప్రచారం

ఖలీల్‌వాడి, నవంబర్ 6 : సమైక్యపాలనలో నగరం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలో నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా అన్నారు. జిల్లాకేంద్రంలోని 24వ డివిజన్ (గాయత్రీనగర్)లో నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నగరంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధితోపాటు సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ వివరించారు. గాయత్రీనగర్‌కు చేరుకున్న బిగాలకు డివిజన్‌లోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుందరంగా మార్చామని అన్నారు. అన్ని డివిజన్లలోని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందజేస్తున్నామన్నారు. ఆధునిక హంగులతో వైకుంఠధామాల నిర్మాణం చేపట్టామని, సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. కారు గుర్తుకే ఓటు వేసి, తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో మేయర్ దండు నీతూకిరణ్, మాజీ కార్పొరేటర్ ఎనుగందుల మురళి, గుజ్జేటి వెంకటనర్సయ్య, ఎస్ ఆర్.సత్యపాల్, ధర్మపురి, కస్తూరి గంగరాజు పాల్గొన్నారు.

## బిగాలకు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



నగరంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఖలీల్‌వాడి, నవంబర్ 6 : బీఆర్‌ఎస్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తాకు మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు నగరంలోని అన్ని డివిజన్లలో ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, నాయకులు సోమవారం ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేసి బిగాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



మెడల్స్‌ను చూపుతున్న జిల్లాకు చెందిన క్రీడాకారిణులు

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 6 : రూరల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. జిల్లా విద్యార్థులు కబడ్డీ అండర్-14 విభాగంలో బాలికలు మొదటి బహుమతి, ఖోఖో విభాగంలో బాలురు మొదటి బహుమతి, కబడ్డీ అండర్-19 బాలుర విభాగంలో మొదటి బహుమతి సాధించినట్లు జిల్లా అధ్యక్షుడు అబ్బగోని అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సంగీత్, కోశాధికారి భాస్కర్, ప్రధానకార్యదర్శి బుస్స మహేశ్, ఉప కార్యదర్శి దత్తు తెలిపారు. స్టేట్ మీట్ కోచ్‌గా చందు వ్యవహరించగా.. రంజిత్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. క్రీడాపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

## బిగాల ఆధ్వర్యంలో చేరికలు

### నాగారం వైశ్య సంఘానికి చెందిన సుమారు 100 మంది బీఆర్‌ఎస్‌లోకి ..



పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

ఖలీల్‌వాడి, నవంబర్ 6 : నగరంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నాగారం 300 క్వార్టర్స్ వైశ్య సంఘం నాయకులు పెద్ది మహేశ్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు సుమారు 100 మంది సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో పార్టీలో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ.. నాగారం ప్రాంతాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేశామని, బోధన్ రోడ్డు నుంచి వర్ని రోడ్డు వరకు బీటీ రోడ్డు వేసి రవాణా వ్యవస్థను మెరుగుపరిచామని తెలిపారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్, సిర్ప రాజు, మాదని శ్రీధర్, పాల్తీ రవికుమార్, చిదుర శ్రీను, కొవూరి జగన్, కుమబా సంపత్, గారపల్లి ప్రవీణ్ పాల్గొన్నారు. నగరంలోని 33వ డివిజన్‌కు చెందిన సుమారు 200 మంది మహిళలు బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

# బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యం

- సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే అభ్యర్థుల విజయానికి శ్రీరామరక్ష
- కేసీఆర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ అమీర్

నిజామాబాద్ రూరల్, నవంబర్ 6 : రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు చెందిన బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయం కోసం కేసీఆర్ సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నారని కేసీఆర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ ఆమేర్ తెలిపారు.

నగర శివారులోని 18వ డివిజన్ పరిధిలో ఉన్న లక్ష్మీప్రియ నగర్‌లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు రమణారావుతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలతో ఊహించని విధంగా అభివృద్ధి పనులు చేపట్టారని, పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలుచేస్తున్నారని అన్నారు. సేవాదళ్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా తాను అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నానని పేర్కొన్నారు. పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి శ్రీరామరక్షగా నిలుస్తాయన్నారు.

బీఆర్‌ఎస్ మూడోసారి కూడా అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కేసీఆర్ సేవాదళ్ కార్యకర్తలు కృషి చేస్తున్నారన్నారన్నారు. సమావేశంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాదన్నగారి మధుసూదన్‌రావు, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్పొరేటర్ యమునా అనిల్, నాయకులు పృథ్వీరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, శేఖర్ రాజు, అంజయ్య, శంకర్, నీలంరెడ్డి, నాగారావు తదితరులు పాల్గొన్నారు.



18వ డివిజన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేసీఆర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మహ్మద్ అమీర్, చిత్రంలో జడ్పీచైర్మన్ విఠల్‌రావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి తదితరులు